క్లుప్తంగా

లక్కీ డ్రా ద్వారా 'డబుల్' లబ్ధిదారుల ఎంపిక

చందంపేట : చందంపేట మండలంలోని గాగిళ్లాపురం గ్రామంలో నిర్మించిన 25 డబుల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి శుక్రవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో లక్కీ డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించి ఇస్తుందని తెలిపారు. కాగా గాగిళ్లాపురం గ్రామంలో 52మంది డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా ఈ మేరకు అర్హులను గుర్తించి లక్కీ డ్రా పద్ధతిన ఇళ్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ రాములునాయక్, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ బుజ్జి, ఆర్ఐ నజీర్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న నాయకులు

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారికుంటతండా గ్రామ పంచాయితీలోని చింతచెట్టు తండా నుంచి మంగళ్ తండా రోడ్డుకు శుక్రవారం స్థానిక సర్పంచ్ కుర్ర సుజాత, ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణకాంత్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అభివృద్ధి నిధులు(ఎస్టీ ఎస్డీఎఫ్) నుంచి రూ.10లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆయా రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆజ్మీర శ్రీను, స్వామి, బాలు, రంగా, చింటు, పూర్యా, బాసూ, సేవా, రవి తదితరులున్నారు.

రైతులు ఆధార్ అప్‌డేట్ చేయించాలి

మిర్యాలగూడ : రైతులు తమ ఆధార్‌కార్డును అప్‌డేట్ చేయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన పత్తిని రూ.7020కు సీసీఐ అమ్మడానికి రైతులు తమ ఆధార్‌కార్డు అప్‌డేట్, ప్రామాణీకరణ చేసినట్లు రుజువు చూపించాలన్నారు. ఆధార్ నిర్ధారణ, ఆధార్‌తో అనుసంధానం చేయబడి మొబైల్ నెంబర్, వాడుకలో ఉన్న బ్యాంక్ ఖాతా సంఖ్యకు సరిగా ఉంటేనే సీసీఐ డబ్బులు వారి ఖాతాల్లో జమా అవుతాయని తెలిపారు. ఆధార్ ప్రామీణకరణ చేయనట్లయితే రైతులు తీసుకొచ్చిన పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేయబడదని తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

పెద్దఅడిశర్లపల్లి : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి రాజునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద నయరా పెట్రోల్ బంక్ వద్ద వినియోగదారులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా పెట్రోల్ బంక్‌లలో, కళ్యాణ మండపాలు, సినిమా థియేటర్లలో తప్పనిసరిగా ఫైర్ సెఫ్టీ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చందూనాయక్ పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు శుక్రవారం అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ నక్క సుభద్ర మాట్లాడుతూ గర్భిణులు ప్రతి రోజూ ఆకుకూరలు, కూరగాయలు, కోడిగుడ్లు తినడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, పల్లవి, కృష్ణవేణి, రేవతి, దివ్య, పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ


ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీవాసులకు జీఓ నంబర్ 58ప్రకారం ఇళ్ల పట్టాలను శుక్రవారం స్థానిక తహసీల్దార్ దివ్యారెడ్డి, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగంధర్‌రెడ్డి, వస్కుల శ్రీను, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు చిరుమర్తిలో వైద్య శిబిరం

మాడుగులపల్లి : మండలంలోని చిరుమర్తి గ్రామంలో నేడు (శనివారం) వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆసిఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో ఉదయం 10.30 గంటలకు పంచాయతీ కార్యాలయానికి రావాలని సూచించారు. పాములపాడు పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది సహకారంతో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థుల సమగ్ర వికాసాభివృద్ధే లక్ష్యం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పేద విద్యార్థుల సమగ్ర వికాసాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అల్పాహార పథకాన్ని శుక్రవారం పట్టణంలోని షాబునగర్, తాళ్లగడ్డలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్క పాఠశాలను ఎంపిక చేసి సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామీణ, నిరుపేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఉదయం సరిపడా ఆహారం లభించక అర్ధాకలితో విద్యార్థులు పాఠశాలలకు హాజరవుతున్నారన్నారు. విద్యార్థుల శారీరక పెరుగుదలను దృష్టిలో ఉంచుకోని సీఎం కేసీఆర్ చిరుధాన్యాలు, అధిక పోషకాలు కలిగిన పదార్థాలతో రోజుకొక మెనూ చొప్పున ప్రతిరోజూ ఉదయం 8.30గంటలకే అల్పాహారాన్ని తయారు చేసి విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల డ్రాపౌట్ నివారణకు, ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, మూడుసార్లు రాగిజావా అందించి విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీఓ చెన్నయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, స్థానిక కౌన్సిలర్లు బంటు రమేష్, కందగట్ల అశోక్, సర్పంచ్ రవీందర్‌నాయక్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ, ఎంఈఓ బాలాజీనాయక్, సంజీవరెడ్డి, షేక్ నాగుల్‌బాబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలి

ఈనెల 10న మిర్యాలగూడలో నిర్వహించే మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభ నిర్వహణలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్, సభాస్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీఎస్పీ వెంకటగిరి, ఆర్డీఓ చెన్నయ్య, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మాథమెటిక్స్ పరీక్షలో స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పదోతరగతి విద్యార్థి కె.అక్షర, ఎస్.గురువారెడ్డి, 9వ తరగతి విద్యార్థులు జి.గౌతమ్‌తేజ, 8వ తరగతికి చెందిన బి.చైత్రశ్రీలు అర్హత సాధించి జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు శాలువా కప్పి, స్వీట్లు తినిపించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఉదయ్‌భాస్కర్, అశోక్, సైదిరెడ్డి, శ్రీచైతన్య పాఠశాల డీజీఎం సుధాకర్, సృజన్ రాథోడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసచారి, శ్రీనివాస్, సోమయ్య, మహేశ్వర్‌రావు, బాలాజీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌లో చేరిక

తుంగపాడు గ్రామానికి చెందిన 150 మంది కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం లకు చెందిన కార్యకర్తలు పీఏసీఎస్ చైర్మన్ శాగం ఆదిరెడ్డి, పారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఫలికుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల లక్ష్మయ్య, మచ్చ లక్ష్మయ్యల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

జిల్లా సాధనకు కలిసికట్టుగా పోరాడాలి

మిర్యాలగూడ టౌన్ : కలిసిగట్టుగా పోరాడితేనే మిర్యాలగూడ జిల్లాను సాధించుకోగలుతామని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష 6వరో రోజుకు చేరుకోగా యూత్ కాంగ్రెస్ నాయకులు కూర్చున్న దీక్షలను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అలాగే ఈ దీక్షకు క్లాత్ మార్చెంట్ అసోసియేషన్, నేరేడుచర్ల మండల సీపీఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడారు. ద్విచక్ర వాహనాలపై మిర్యాలగూడ జిల్లా పేరుతో తయారు చేసిన స్టిక్కర్లను శుక్రవారం రిలే దీక్ష శిబిరం వద్ద పట్టణానికి చెందిన రిటైర్డ్ రెవెన్యూ అధికారి చెన్నూరి రంగారావు తయారు చేయించిన 'మిర్యాలగూడ జిల్లా'స్టిక్కర్లను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయనాయుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, కౌన్సిలర్ ఎస్‌కె జానీ, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు హజరుద్దీన్, జమీర్,చంటి, అశోక్, పోలగాని వెంకటేష్ గౌడ్, సతీష్‌నాయుడు, ప్రశాంత్, గోవింద్‌సింగ్, కిషన్ నాయక్, క్లాత్ మార్చెంటు అసోసియేషన్ నాయకులు నీలా మోహన్‌రావు, ప్రసాద్, రాపోలు శ్రీను, నేరేడుచర్ల సిపిఐ నాయకులు అంబటి బిక్షం, ఉద్యోగుల సంఘం నాయకులు కోల సైదులు ముదిరాజ్, దశరథనాయక్, జయరాజు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు

త్వరలో బీఆర్ఎస్ 'పవర్' కట్ ఖాయం


సబ్ స్టేషన్ ఆపరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాడుగులపల్లి : సాగుకు కరెంట్ సక్రమంగా ఇవ్వలేని బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్ త్వరలో కట్ కావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులుతో కలిసి శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అప్రకటిత కోతలు విధించడం దారుణమని మండిపడ్డారు. అంతకుముందు చెరువుపల్లి గ్రామానికి చెందిన నర్సిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జానయ్య, నర్సింహ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అశోక్, వెంకన్న, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలి


జేడీకి వినతిపత్రం ఇస్తున్న గొర్రెల సొసైటీ చైర్మన్లు

మాడుగులపల్లి : రెండో విడత గొర్రెల యూనిట్ల ను డీడీలు చెల్లించిన వారికి పంపిణీ చేయాలని గొర్రెల పెంపకందారుల సహకారం సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో పలువురు గొర్రెల సొసైటీ చైర్మన్లతో కలిసి పశుసంవర్ధక శాఖ జేడీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సకాలంలో గొర్రెలు పంపిణీ చేయకపోవడంతో అప్పులు తెచ్చి డీడీలు చెల్లించిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గొర్రెలు పంపిణీ సాధ్యం కాకపోతే లబ్ధిదారులకు నగదు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బందెల తిరుపతయ్య, సైదులు, కోటేష్, బండారి, నరేష్, వెంకన్న, కోటి, నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రావుల సత్యనారాయణ తల్లి రావుల లక్ష్మమ్మ మృతి బాధాకరమని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్‌లు పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ : రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సయ్యద్‌లు అన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, సీఐటీయూ నాయకులు శ్రీను, బేగం, విజయలక్ష్మి, నాగలక్ష్మీ, పద్మ, దివ్య, కలమ్మ, భాగ్యమ్మ, సువార్త, వెంకటమ్మ, మంగమ్మ, శ్వేత, పాల్గొన్నారు.

డిండి : ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ ఎదుట సమ్మె చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మె చేస్తున్న వారిలో లక్ష్మయ్య, పద్మ, అలివేలు, అరుణ, మమత, సుందరమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

హాలియా : మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరింది. సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు తమ మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాధికారి బాలునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన సంఘం జిల్లా నాయకులు పానుగంటి లక్ష్మమ్మ, అలివేలు, బందిలి మణి, లలిత, శోభ, మట్టమ్మ, గౌసియా, యాదగిరి, వెంకన్న, వెంకటమ్మ, సత్యమ్మ, పద్మ ఉన్నారు.


మిర్యాలగూడ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మెనూ సక్రమంగా అమలు చేయాలి

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలని గిరిజన అభివృద్ధి సహకార సంస్థ(ట్రైకార్) చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీలో ఉన్న మినీ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు జానయ్య, సుశీల్ నాయక్, నగిరి శ్రీనివాస్, చందు నాయక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రైకార్ చైర్మన్ రాంచందర్ నాయక్

అధిక సాంద్రత విధానంతో దిగుబడి ఎక్కువ


పత్తి చేనును పరిశీలిస్తున్న ఏఓ వెంకన్న

కొండమల్లేపల్లి : రైతులు పత్తి పంటను అధిక సాంద్రత విధానంలో సాగు చేస్తే దిగుబడి ఎక్కువగా వస్తుందని మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో అధిక సాంద్రత విధానంలో రైతులు సాగు చేసిన పత్తి చేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు అధిక సాంద్రత విధానంలో పత్తి పంటను సాగు చేయడం వల్ల పత్తిపంట ఒకేసారి దిగుబడి వస్తుందని, మరల తిరిగి యాసంగి సాగుకు వేరే పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ రకం పంటను సాగు చేసే రైతులకు కేంద్ర ప్రభుత్వం విత్తనాల ఖర్చులను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్, రైతులు బొడ్డుపల్లి లాలయ్య, ధనయ్య, ముత్తయ్య, నరసింహ, ముత్యాలు, చంద్రయ్య, లాల్ మహమ్మద్, అంజయ్య, బుచ్చయ్య, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలి

హాలియా : రానున్న ఎన్నికల్లో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు అన్నారు. ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో మండలంలోని అన్ని గ్రామాలకు బీఆర్ఎస్ కండువాలు, జెండాలు పంపిణీ చేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, పోషం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటయ్య, లక్ష్మణ్ యాదవ్, చేగొండి కృష్ణ యాదవ్, యడవెల్లి నాగరాజు, యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : జిల్లా, నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన మండలంలోని ఎల్లాపురంతండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, నవతలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా , పూల మాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కె.శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ శంకర్‌నాయక్, నోవా, సుశీల, స్వాతి, రమేష్, అశోక్ పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : విద్యార్థుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అల్పాహార పథకాన్ని శుక్రవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల మండల పరిషత్ ప్రాతమిక పాఠశాల్లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించి మాట్లాడారు. బడి పిల్లల భవితకు బలవర్ధకమైన అల్పాహారం అనే నినాదంతో మరో మానవీయ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు అల్పాహారం వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిలా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ యడవెల్లి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కూరాకుల వెంకటేశ్వర్లు, యనమల సత్యం, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కమిషనర్ వీరారెడ్డి, ఎంఈఓలు బాలునాయక్, తరి రాము, మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కుల వృత్తుల అభివృద్ధికి కృషి

త్రిపురారం : రాష్ట్రంలో కుల వృత్తుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజా సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనైనా ఉన్నాయా అని ఎమ్మెల్యే భగత్ అన్నారు. శుక్రవారం త్రిపురారంలో బతుకమ్మ చీరల పంపిణీ, మండలంలోని అల్వాల పాడ్ గ్రామ పంచాయతీలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనం, రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, కలగాని శ్రవణ్ కుమార్, చెవుల రామయ్య, ఎంపీఓ బిక్షం రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్ రైతుబంధు సమితి సభ్యులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు జానయ్య, రామచంద్రయ్య, వెంకటాచారి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.


హాలియా : అనుములలో విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే భగత్

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి


విద్యార్థులతో కలిసి అల్పాహారం తింటున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని పద్మటిపల్లిలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులు, పాత్లావత్ తండా(పి)లో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, ధర్మతండాలో రూ.2.40కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఎర్రబిచ్యతండాలో రూ.2కోట్లతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, కొండభీమనపల్లి, రూ.5లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులతో పాటు మైనంపల్లి, మడమడక, కాచారం, తెలుగుపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్‌గౌడ్, పల్లా ప్రవీణ్‌రెడ్డి, టీవీఎన్.రెడ్డి, వెంకట్‌రెడ్డి, వేముల రాజు, సర్పంచులు రాజ్‌కుమార్, విద్యావతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

దేవరకొండ పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార (సీఎం బ్రేక్ ఫాస్ట్)పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ అల్పాహారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, నర్సింహ, ఎంఈఓ మాతృనాయక్, టీవీఎన్.రెడ్డి, కౌన్సిలర్ గాజుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో 50వేల మెజార్టీతో గెలుస్తాం

త్రిపురారం : త్వరలో జరగనున్న ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ 50వేల మెజార్టీతో గెలవబోతుందని, కార్యకర్తలు గ్రామస్థాయిలో కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ 1200మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణను బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టించారన్నారు. ఏఐసీసీ బృందం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులకు పార్టీ కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండలంలోని మాటూర్, లోక్యా తండా, కంపాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మునగభావి గూడెంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, కర్నాటి లింగారెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీబీ రవి, పద్మ, వెంకట్రాం, కోఆప్షన్ హుస్సేన్, అనుముల వెంకట్ రెడ్డి, జానయ్య, అమరేందర్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జైవీర్‌రెడ్డి

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన పెయింటింగ్ కార్మికుడు నవీన్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ కుటుంబానికి రూ.10వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. కార్మికులు ఐక్యంగా ఉండి ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, రాజు, పాశం గోవర్ధన్‌రెడ్డి, డి.రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆశా కార్యకర్తల సమ్మె

త్రిపురారం : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం ఆశా కార్యకర్తలంరూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డికి మండల కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు, పలు గ్రామాల ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల బిక్షాటన

అడవిదేవులపల్లి : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు భిక్షాటన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళావతి, సావిత్రి, కమల, జానకయ్య, పద్మ, నాగలక్ష్మి, రోజాభాయ్, నాగమణి తదితరులున్నారు.


అడవిదేవులపల్లి : భిక్షాటన చేస్తున్న ఆశా వర్కర్లు

ఆడబిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యం


వేములపల్లి : మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

మాడుగులపల్లి : ఆడబిడ్డల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలీ అన్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీ కనకారెడ్డితో కలిసి శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోరెండ్ల సునీత, వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, అజయ్ కుమార్, రవి, చంద్రకళ, నాగమ్మ, నర్సమ్మ, పద్మ పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామంలోని మహిళలకు బతుకమ్మ చీరలను ఆ గ్రామ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరి రాము, కందుల నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి, రామచంద్రు, సంజీవచారి, భిక్షం, సైదులు తదితరులు పాల్గొన్నారు.